క్లుప్తంగా

కొండెక్కిన కోడ్



వైఎస్సార్ విగ్రహానికి ముసుగు వేసి, అధికారులు వదలిపెట్టిన అధికార పార్టీ ఫ్లెక్సీ

సామర్లకోట: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు రాజకీయ ఫ్లెక్సీలను చాలా మటుకు తొలగిస్తున్నారు. ప్రముఖ రాజకీయ, జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. సామర్లకోట–పెద్దాపురం రోడ్డులో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీ మాత్రం వారికి కనపడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ కూడలి పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోనికి వస్తుందని స్థానిక మున్సిపల్ అధికారులు వింత వాదన చేస్తున్నారు. కోడ్ ఎక్కడైనా ఎవరికైనా అమలు చేయాల్సిందేనని వారు గుర్తించకపోవడం శోచనీయం. స్థానిక అధికారులు స్పందించక పోతే సోమవారం జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ–1	85558 71069
ఎంఈఓ–2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి	
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ– 1	9951422177
ఉప్పాడ–2	6304179606
ఉప్పాడ–3	6976476445
ఉప్పాడ–4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి–1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం–1	9492834413
కొండెవరం–2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి–1,2	9493288248
అమీనాబాద్ –1	8555818794
అమానాబాద్–2	8332006890
యండపల్లి–1	9949563505
యండపల్లి–2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ–1	9704397769
పొన్నాడ–2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

సినిమాలు

పెద్దాపురం	
లలితా స్క్రీన్–1	జీబ్రా
లలితా స్క్రీన్–2	అమరన్
వీరభద్ర	మెకానిక్ రాకీ
శోభా	దేవకీనందన వాసుదేవ
సామర్లకోట	
అనుశ్రీ స్క్రీన్–1	దేవకీనందన వాసుదేవ
అనుశ్రీ స్క్రీన్–2	అమరన్
విఘ్నేశ్వర	మెకానిక్ రాకీ
పిఠాపురం	
వెంకటేశ్వర థియేటర్	దేవకీనందన వాసుదేవ
సత్య	జిబ్రాన్
అన్నపూర్ణ	అమరన్
పూర్ణ	మెకానిక్ రాకీ
ఉప్పాడ	
శ్రీనివాస థియేటర్	అమరన్

అడుగడుగునా నిర్లక్ష్యం!

- ప్రతిపాదనలకే పరిమితమైన వంద పడకల ఆస్పత్రి
- భవనం సిద్ధంగా ఉన్నా అనుమతులకు నిరీక్షణ
- 20 ఏళ్లుగా ఇదే సమస్య



వంద పడకల విస్తరణకు సిద్ధంగా ఉన్న పెద్దాపురం ఏరియా ఆసుపత్రి భవనం

పెద్దాపురం: స్థానికుల చిరకాల వాంఛ వంద పడకల ఆస్పత్రి ప్రతిపాదనలకే పరిమితమైపోయింది. డివిజన్ పరిధిలో పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి, అనపర్తి నియోజకవర్గంలోని రంగంపేట మండలాల నుంచి నిత్యం సుమారు 350 నుంచి 400 మంది వరకు వైద్యం కోసం ఇక్కడి ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. అవసరాలు, అవకాశాలు ఉన్నో అడుగడుగునా దీని నిర్మాణంపై నిర్లక్ష్యం వ్యక్తమవుతోంది.

మాజీ ఎమ్మెల్యే బొడ్డు భాస్కర రామారావు హయాంలో పెద్దాపురం నడిబొడ్డున ఉన్న ఆసుపత్రిని పట్టణ శివారు రాజమహేంద్రవరం రహదారిలో పాండవుల మెట్ట సమీపంలో సామాన్య ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టారు. నాటి నుంచి ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్, వంద పడకలు ఆసుపత్రి ప్రతిపాదనలన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. ప్రస్తుత ఎమ్మెల్యే చినరాజప్ప హయాంలోనూ ఏరియా ఆస్పత్రి అని బోర్డు మార్చారు తప్ప వంద పడకల ప్రస్తావన మాత్రం లేదు. ఇక్కడకు మంజూరు కావల్సిన వంద పడకల ఆసుపత్రి అనపర్తికి తరలిపోయింది. కొంత కాలం తరువాత ప్రత్తిపాడుతో కలిపి పెద్దాపురానికి వంద పడకల ఆసుపత్రి ప్రతిపాదన మళ్ళీ తెరపైకి తీసుకువచ్చారు. ఈ సారి ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానిని పిఠాపురానికి తీసుకుపోయారు. దీంతో పెద్దాపురం వంద పడకల ఆసుపత్రి ప్రస్తావన ప్రశ్నార్థకమైంది.



ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులు



రక్త పరీక్షల కోసం ఎదురు చూస్తున్న రోగులు

భవనం సిద్ధం.. ప్రతిపాదన శూన్యం..

ఏరియా ఆసుపత్రికి అవసరం అయిన భవనం సిద్ధంగా ఉంది. చిన రాజప్ప ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే భవన నిర్మాణం పూర్తి చేశారు. స్థానిక లలితా రైస్ ఇండస్ట్రీస్ సీఎస్ఆర్ నిధుల నుంచి సుమారు 22 లక్షల రూపాయల వ్యయంతో సామగ్రిని అందజేశారు. ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారు కానీ ఏరియా ఆసుపత్రి ప్రతిపాదన పూర్తి కాలేదు. ఏరియా ఆసుపత్రిగా మారితే వస్తున్న రోగులకు అవసరమైన మందుల సరఫరా అవసరమైన వాటికి కొనుగోలుకు నిధుల కేటాయింపు, డిజిటల్ ఎక్స్‌రే, స్కానింగ్ సెంటర్ వస్తాయి. గతంలో శాసనమండలి సభ్యులు అనేక సందర్భాల్లో పెద్దాపురం వంద పడకల ఆసుపత్రిపై ప్రతపాదన కూడా చేశారు.

ప్రభుత్వం స్పందించాలి



ఏళ్ల తరబడి ఉన్న పెద్దాపురం వంద పడకల ఆసుపత్రి ప్రతిపాదనలపై ప్రభుత్వం స్పందించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు దృష్టి సారించి ప్రజల అవసరాలను తీర్చాల్సి ఉంది.

– విజ్జపు రాజశేఖర్, సీనియర్ కౌన్సిలర్, పెద్దాపురం

అఖిలపక్షంగా అడుగుదాం



వంద పడకల ఆసుపత్రి అంశం పట్టణానికి సంబంధించినది. పట్టణ ప్రజలతో పక్క మండలాల ప్రజలకు అవసరమైన ప్రతిపాదన ఇది. తక్షణం ఏరియా ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి విన్నవిద్దాం. వినకపోతే ఆందోళన చేద్దాం. ఇందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి.

– డి.క్రాంతికుమార్, సీపీఎం మండల కార్యదర్శి, పెద్దాపురం

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



కుతుకుడుమిల్లిలో ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ

కొత్తపల్లి: అర్హులందరూ ఓటుహక్కు నమోదు చేసుకుని, ఎన్నికల్లో వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ సూచించారు. మండలంలోని పోలింగ్ బూత్‌లలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 70 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాలు ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట: స్థానిక సత్యనారాయణపురంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు విన్నకోట సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నిమిషాల నుంచి ఉచితంగా సుగర్, బీపీ పరీక్షలు చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారు ఎటువంటి ఆహారం తీసుకోకుండా రావాలని ఆయన సూచించారు.

నాణ్యతకు తిలోదకాలు



కొత్తమూలపేటలో అధికారుల పర్యవేక్షణ లేకుండా నాసిరకంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు

- గ్రామాల్లో నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణాలు
- అధికారుల పర్యవేక్షణ కరవు

కొత్తపల్లి: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ నిధులు సుమారు రూ.4 కోట్లతో రోడ్లు నిర్మించేందుకు కూటమి నాయకులు శంకుస్థాపనలు చేశారు. ఈ పనులను మండల ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణలో నిర్వహించవలసి ఉంది. ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు మచ్చుకైనా కనిపించడం లేదు. అధికారుల పర్యవేక్షణ కరువైంది. సీసీ రోడ్లు నిర్మాణం తూతూ మంత్రంగానే చేపడుతున్నారు. కాంట్రాక్టర్ల నుంచి అధికారులు మామూళ్ల పుచ్చుకోవడం వల్లనే నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఏఒక్క అధికారి పనులను పర్యవేక్షించడం లేదు. దీంతో ఎటువంటి నిబంధనలు పాటించకుండా రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు.



నాణ్యత లేని కంకర

అంతా పొడి కంకరే

కొత్తమూలపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించిన దాఖలాలు మచ్చుకైనా కనిపించడంలేదు. రోడ్డు నిర్మాణంలో సిమెంట్ కలపని పొడి కంకరపై బూడిద కంకర వేసి నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు ఎత్తులో కూడా ఎటువంటి నిబంధనలు పాటించడం లేదు. దీనిపై మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాస్‌ను వివరణ కోరగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే పనులను నిలిపివేస్తామని తెలిపారు.

కలెక్టరేట్ వద్ద 26న ధర్నా

పెద్దాపురం: కార్మికులు, రైతు సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌ల వద్ద ఈ నెల 26వ తేదీన దేశ వ్యాప్తంగా చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు చింతల సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో శనివారం ఈ మేరకు వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం చింతల మాట్లాడుతూ కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు, వడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 23 మందికి జరిమానా

పిఠాపురం: మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో 23 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున రూ.2.30 లక్షలు జరిమానా విధిస్తూ పిఠాపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.విజయ రామేశ్వరి శనివారం తీర్పు చెప్పారు. పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ మణికుమార్ కేసులు నమోదు చేశారు. కానిస్టేబుల్ కరీమ్ నిందితులను కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ జరిమానా విధించారు.

ఉత్సాహంగా సైన్స్ ఫెయిర్ పోటీలు



ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

తుని: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ సైన్స్ ఫెయిర్‌లో వెలుగు చూసిందని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ అన్నారు. స్థానిక రోటరీక్లబ్ భవనంలో శనివారం రంగం యువజనోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించారు. తుని, పాయకరావుపేట పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల నుంచి 25 జట్లు పోటీలో పాల్గొన్నాయి. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీలకు న్యాయనిర్ణేతలుగా షేక్ నాగూర్, టి.శేషగిరి, సీహెచ్ లోవరాజు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయ్‌ప్రకాష్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో లయోలా, ద్వితీయ స్థానంలో శ్రీప్రకాష్, సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో గాయత్రి, ద్వితీయ స్థానం పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కై వసం చేసుకున్నారని ప్రోగ్రాం కమిటీ చైర్మన్ టి.నాగిరెడ్డి తెలిపారు. రోటరీక్లబ్ తుని శాఖ అధ్యక్షుడు సీహెచ్ మంగరాజు, కార్యదర్శి వీర్రాజు, కోశాధికారి కిశోర్‌రెడ్డి, బుచ్చిరాజు, గణేష్ పాల్గొన్నారు.

పాదగయను దర్శించుకున్న సినీ నటుడు జోగినాయుడు



పాదగయ క్షేత్రంలో సినీ నటుడు జోగినాయుడు దంపతులు

పిఠాపురం: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని ప్రముఖ సినీ నటుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు జోగి నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. సతీ సమేతంగా ఆలయానికి వచ్చిన ఆయనకు పండితులు స్వాగతం పలికారు. ఆలయంలో కుక్కుటేశ్వరస్వామి, పురుహుతికా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఆయన ఆయన మిత్రుడు, కాంట్రాక్టర్ ముమ్మిడి శివశంకర్ ఉన్నారు.

పంచారామక్షేత్రంలో భక్తుల రద్దీ



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు



సీఈఓ దంపతులకు ఆశీర్వచనాలు అందజేసిన పండితులు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారా రామ భీమేశ్వర ఆలయంలో కార్తిక మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం క్షేత్రంలో జరిగే తొలి అభిషేకాన్ని తిలకించడానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు అభిషేకాలు పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. స్వామి వారు అభిషేక ప్రియుడు కావడంతో భక్తులు ఆలయ ప్రాంగణంలోని శివలింగానికి జల, క్షీరాభిషేకాలు చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయంలో లక్షపత్రి పూజ, లక్ష బిల్వార్చన చేశారు.

స్వామివారిని దర్శించిన ఎన్నికల సీఈఓ

సీనియర్ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర జాయింట్ ఎలక్షన్ సీఈఓ వెంకటేశ్వరరావు దంపతులు శనివారం పంచారామ క్షేత్రంలో పూజలు చేశారు. ఈఓ ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఆలయంలో పూజల అనంతరం వారికి పండితులు వేదాశీర్వచనం చేశారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్
- గిరిజన గ్రామాల్లో పర్యటన



గిన్నిలారంలో గిరిజనులతో సమావేశమైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్

రౌతులపూడి: సబ్‌ప్లాన్ ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ వడిత్యా శంకర్ నాయక్ కోరారు. మండలంలోని సబ్‌ప్లాన్ ఏజెన్సీ గ్రామాలు పెద్దూరు, గిన్నిలారంలో శనివారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తమకు కులధ్రువీకరణ పత్రాలు రావడం లేదని, రహదారి, విద్యుత్ సదుపాయం కల్పించాలని కొండరెడ్లు కోరారు. కరెంట్ బిల్లు కట్టకపోతే కనెక్షన్ కట్ చేస్తామని విద్యుత్ అధికారులు బెదిరిస్తున్నారని గిరిజనులు వాపోయారు. దీనిపై ఎలక్ట్రికల్ ఏఈని శంకర్ నాయక్ ఆరా తీశారు. ఎస్టీ ఏరియాలో విద్యుత్ వినియోగదారులు కులధ్రువీకరణ పత్రం ఇవ్వకపోవడంతో కరెంట్ కనెక్షన్లు కట్ చేశామని విద్యుత్ ఏఈ తెలిపారు. రెండు నెలల్లో కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని, విద్యుత్ కనెక్షన్‌లు పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని గిరిజనులు కోరారు. కలెక్టర్‌తో చర్చించి ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామకృష్ణయ్య, తహసీల్దార్ పోతురాజు, ఎంఈఓ కొండబాబు, పశువైద్యాధికారి వీరరాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం – న్యూఢిల్లీ	ప్రతిరోజు	00–08	00–10
12703	హౌరా – సికింద్రాబాద్	ప్రతి రోజు	00–44	00–45
11020	భువనేశ్వర్–బెంగళూరు	ప్రతిరోజు	00–54	00–55
17220	విశాఖపట్నం–మచిలీపట్నం	ప్రతిరోజు	01–04	01–05
12552	కామాఖ్య – బెంగళూరు	శుక్ర	01–08	01–10
22883	పూరి – బెంగళూరు	శని	01–23	01–25
22707	విశాఖపట్నం–తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01–23	01–25
18519	విశాఖ–లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01–43	01–45
22859	పూరి – చెన్నై సెంట్రల్	సోమ	03–13	03–15
22825	షాలిమార్–చెన్నై సెంట్రల్	బుధ	03–44	03–35
17258	కాకినాడ–విజయవాడ	ప్రతి రోజు	04–33	04–35
12755	కాకినాడ–భావనగర్	గురు	05–53	05–55
17481	బిలాస్‌పూర్–తిరుపతి	బుధ,ఆది	05–49	05–50
17479	పూరి – తిరుపతి	బుధ, ఆది	05–49	05–50
22851	సంత్రాగచ్చి–మంగుళూరు	శుక్ర	06–13	06–15
18045	షాలిమార్–హైదరాబాద్	ప్రతి రోజు	06–33	06–35
17206	కాకినాడ–సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06–24	06–25
22701	విశాఖపట్నం–విజయవాడ	గురు, ఆది	07–48	07–50
12773	షాలిమార్–సికింద్రాబాద్	గురు	08–03	08–05
12805	విశాఖ–లింగంపల్లి	ప్రతి రోజు	08–44	08–45
17221	కాకినాడ–లోకమాన్యతిలక్	బుధ, శని	09–23	09–25
17240	విశాఖ–గుంటూరు	ప్రతీ రోజు	09–59	10–00
22807	సంత్రాగచ్చి–చెన్నై	బుధ, శని	09–43	09–45
22841	సంత్రాగచ్చి–తాంబరం	మంగళ	09–44	09–45
18567	విశాఖ–కొల్లాం	గురు	09–44	09–45
12803	విశాఖ–నిజాముద్దీన్	సోమ,శుక్ర	10–18	10–20
18503	విశాఖ–సాయినగర్	గురు	10–38	10=40
12835	హటియా–బెంగళూరు	మంగళ,బుధ	11–03	11–05
12376	జసిదీహ్–తాంబరం	గురు	11–04	11–05
18637	హటియా–బెంగళూరు	ఆది	11–04	11–05
22837	హటియ–ఎర్నాకుళం	మంగళ	11–04	11–05
18111	టాటానగర్–బెంగళూరు	శుక్ర	11–04	11–05
13351	ధన్‌బాద్–అలప్పుజ	ప్రతి రోజు	11–29	11–30
12863	హౌరా–బెంగుళూరు	ప్రతి రోజు	14–44	14–45
17644	కాకినాడ–పుదుచ్చేరి	ప్రతి రోజు	14–53	14–55
18047	షాలిమార్–వాస్కోడగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14–59	15–00
12717	విశాఖ–విజయవాడ	ప్రతి రోజు	15–14	15–15
17250	కాకినాడ–తిరుపతి	ప్రతి రోజు	15–28	15–30
18463	భువనేశ్వర్–బెంగళూరు	ప్రతి రోజు	15–43	15–45
17488	విశాఖపట్నం–కడప	ప్రతి రోజు	16–39	16–40
12845	భువనేశ్వర్–బెంగళూరు	ఆది	16–29	16–30
12660	షాలిమార్–నాగర్‌కోయిల్	గురు	16–28	16–30
12839	హౌరా–చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16–29	16–30
17210	కాకినాడ–బెంగళూరు	ప్రతి రోజు	17–38	17–40
15906	డిబ్రూఘర్–కన్యాకుమారి	సోమ	17–54	17–55
17015	భువనేశ్వర్–సికింద్రాబాద్	ప్రతి రోజు	19–03	19–05
12737	కాకినాడ–లింగంపల్లి	ప్రతిరోజు	19–33	19–35
12727	విశాఖ–హైదరాబాద్	ప్రతి రోజు	19–53	19–55
20803	విశాఖ– గాంధీధాం	గురు	20–23	20–25
20819	పూరి– ఓఖా	ఆది	20–23	20–25
12861	విశాఖ–కాచిగూడ	ప్రతి రోజు	20–59	21–00
22801	విశాఖ– చెన్నై	శుక్ర	21–18	21–20
12783	విశాఖ–సికింద్రాబాద్	ఆది	21–18	21–20
22869	విశాఖ–చెన్నై	సోమ	21–18	21–20
12898	భువనేశ్వర్–పుదుచ్చేరి	మంగళ	21–18	21–20
22879	భువనేశ్వర్–తిరుపతి	శని	21–38	21–40
22871	భువనేశ్వర్–తిరుపతి	ఆది	21–38	21–40
17244	రాయగడ–గుంటూరు	ప్రతి రోజు	22–39	22–40
18189	టాటానగర్–ఎర్నాకుళం	గురు,ఆది	22–33	22–35
12739	విశాఖ–సికింద్రాబాద్	ప్రతి రోజు	22–54	22–55